# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 25 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం 25-4 -2025 | వెల : .రూ. 5.00




# భారత్‌తో తెగదెంపులు

- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొంటాం
- సైన్యం అందుకు సన్నద్ధంగా ఉంది
- ప్రకటించిన ఇస్లామాబాద్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత్‌తో పూర్తిగా తెగదెంపులు చేసుకుంటున్నట్టు పాకిస్తాన్ నేషనల్ సెక్యూరిటీ కమిటీ ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్తాన్‌కు ఎలాంటి -మిగతా 2 లో



## ముగిసిన వాన్స్ భారత పర్యటన

జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు -మిగతా 2 లో



## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

కాశ్మీర్ ఘటన పరిణామాలపై చర్చ
రెడ్ ఫైల్‌తో వెల్లడంపై సర్వత్రా ఆసక్తి


**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. -మిగతా 2 లో

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం

- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక

**పట్నా,**
ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ -మిగతా 2 లో






## బీఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

భూభారతితో పారదర్శక విధానం
దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

**సిద్దిపేట, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి -మిగతా 2 లో



# ములుగు కర్ర గుట్టల్లో ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టుల మృతి

**ములుగు, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ములుగు జిల్లాలోని తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం -మిగతా 2 లో

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం




- గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేస్తాం
- ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


**హైదరాబాద్ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు -మిగతా 2 లో

# నేటినుంచి భారత్ సమ్మిట్

- ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, -మిగతా 2 లో



## పాక్ గగనతలం మూసివేత

ప్రత్యామ్నాయా మార్గాల్లో విమాన ప్రయాణాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత్- పాక్ మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతల నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించిన -మిగతా 2 లో

## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

-కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు
-25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు




**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను -మిగతా 2 లో

# భారత్‌తో తెగదెంపులు

(మొదటి తరువాయి)

సంబంధం లేదని ఇండియాకు స్పష్టంగా చెప్పినా తమ దేశంపై చర్యలకు సిద్ధమవుతోందని తెలిపింది. తాము కూడా అంతే ధీటు-గా సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నట్టు- ప్రకటించింది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యం సిద్ధంగా ఉందని తెలిపింది. తక్షణం సైన్యానికి సెలవులు రద్దు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. వాఘాబార్డర్ మూసి వేస్తున్నట్టు తెలిపారు. వాణిజ్యపరమైన ఎగుమతులు, దిగుమతులు ఈ రెండు దేశాల మధ్య ఇకపై ఉండబోవని స్పష్టం చేసింది. పాకిస్తాన్ లో ఉంటు-న్న భారతీయులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని సూచించింది.యాత్రికులు, టూరిస్ట్ వీసాలపై వచ్చిన వారు వెంటనే వెళ్లి పోవాలని తెలిపింది. సింధూ నదిలో నీటి వాటాపై తాము ఐక్యరాజ్య సమితిలో సవాలు చేస్తామని స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పక్షాన ఐదుగురు సభ్యులతో కమిటీ- వేయనున్నట్టు- తెలిపింది. అంతర్జాతీయ కోర్టులో ఎదుర్కోవాలని నిర్ణయించింది. బీఎల్ఏ ఉగ్రవాద సంస్థ కీలక నాయకులు భారత్ లోనే ఉన్నారని, కానీ ఎక్కడ ఉగ్రదాడి జరిగినా పాకిస్తాన్ ను నిందించడం ఫ్యాషన్ అయిపోయిందని ఫైర్ అయ్యింది. బీఎల్ఏ ఉగ్రవాదులు తమ వారిపై దాడి చేశారని తెలిపింది. ఉగ్రవాదులు భారత్ భూభాగంలో ఉండటం వల్ల తాము ఏమీ చేయలేకపోతున్నామని కమిటీ- తెలిపింది.

# ముగిసిన వాన్స్ భారత పర్యటన

(మొదటి తరువాయి)

బయలుదేరినట్లు- అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా- భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనంతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

## రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

(మొదటి తరువాయి)

పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు- తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు- సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ- దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# ములుగు కర్ర గుట్టల్లో ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటినుంచి భారత్ సమ్మిట్



(మొదటి తరువాయి)

పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

(మొదటి తరువాయి)

ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# బీఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి తరువాయి)

చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి తరువాయి)

గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు. చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## పాక్ గగనతలం మూసివేత

(మొదటి తరువాయి)

నేపథ్యంలో ఇకపై ప్రత్యామ్నాయ మార్గంలో విమానాలు నడపనున్నట్లు వెల్లడించింది. దీంతో ఆ మేర ప్రయాణ సమయం పెరగనుంది. భారత్‌కు చెందిన విమానాలకు పాకిస్థాన్ తన గగనతలం నుంచి ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఉత్తర అమెరికా, యూకే, యూరప్, పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే,వెళ్లే విమానాలు ప్రత్యామ్నాయ సుదూరపు మార్గంలో ప్రయాణిస్తాయి. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం. గగనతలం మూసివేత మా చేతిలో లేని వ్యవహారం. ఏదేమైనా ఎయిరిండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రత మాకు ముఖ్యం'అని ఎయిరిండియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్ మూసివేతతో తాము నడిపే కొన్ని అంతర్జాతీయ విమానాలపై ప్రభావం పడుతోందని ఇండిగో సంస్థ పేర్కొంది. వీలైనంత తొందరగా గమ్యస్థానాలకు చేర్చడంలో తమ సిబ్బంది ప్రయత్నిస్తారని తెలిపింది. ఒకవేళ మీరు ప్రయాణించబోయే విమానంపైనా దీని ప్రభావం ఉంటే స్టేటస్ చెక్ చేసి తమ వెబ్‌సైట్ ద్వారా రీ బుకింగ్ లేదా రిఫండ్‌ను పొందొచ్చని ప్రయాణికులకు సూచిస్తూ 'ఎక్స్' వేదికగా ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

## ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

(మొదటి తరువాయి)

లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు- చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుం డటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

## తెలుగు పంచాంగం 25/4/2025,శుక్రవారం



మాసం: చైత్రమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి: త్రయోదశి - మధ్యాహ్నం 3:15 వరకు, అనంతరం చతుర్దశి ప్రారంభం
నక్షత్రం: పూర్వాభాద్ర - ఉదయం 11:22 వరకు, అనంతరం ఉత్తరాభాద్ర
ఋతువు: వసంత ఋతువు
అయనం: ఉత్తరాయణం

సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:56 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:31 PM

చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: తెల్లవారుజామున 3:38 AM
చంద్రాస్తమయం: మధ్యాహ్నం 4:02 PM

శుభ సమయాలు
అమృతకాలం: రాత్రి 2:10 AM నుండి 3:38 AM వరకు (తేదీ మారిన తర్వాత)
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:49 AM నుండి 12:39 PM వరకు

అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:43 AM నుండి 12:17 PM వరకు
యమగండం: మధ్యాహ్నం 3:26 PM నుండి 5:00 PM వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:11 AM నుండి 9:02 AM వరకు & సాయంత్రం 4:10 PM నుండి 5:01 PM వరకు

# నిరుపేద బీద కుటుంబాలకు ట్రస్ట్ ల ద్వారా అండగా ఉంటాం

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్**



**కడ్తాల్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిరుపేద బీద కుటుంబాలకు ఉప్పల, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ద్వారా అండగా ఉంటామని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేశ్ లు అన్నారు. గురువారం మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన ఎడ్ల పద్మమ్మ, నర్సింగ్ మైసమ్మ, నిమ్మ రాజు సోమయ్య కుటుంబాలకు పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3,వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2వేలు కలిపి ఒక్కొక్కరికి రూ. 5, వేల చొప్పున ముగ్గురికి రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ట్రస్టుల ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకోవడం జరుగుతుందని ఏ ఆపద వచ్చిన తామందరం అండగా ఉండి తోచిన సహాయం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరికొండ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య, మాజీ సర్పంచ్ లాల్కోట భరతమ్మ నరసింహ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య, యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, సిద్దిగారి సురేష్, ఒగ్గు మహేష్, రామకృష్ణ, ప్రశాంత్, శివ, శ్రీకాంత్, సురేష్, వెంకటయ్య, శ్రీశైలం, నరసింహ, జంగయ్య, సాబేర్, యాదయ్య, శ్రీను, శంకరయ్య, రాజు, దర్గయ్య తదితరులు ఉన్నారు.

# రైతుల భూమి హక్కులకు భరోసా భూ భారతి 2025






**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2025 చట్టం భూసమస్యల పరిష్కారానికి ప్రముఖమైన మార్గంగా మారుతోంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అవగాహన సదస్సులో ఈ చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. సదస్సులో కలెక్టర్ వివరించడంతో, భూములపై రైతులకు సంపూర్ణ యాజమాన్య హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేశారు. ఈ నూతన చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉన్నాయి. భవిష్యత్తులో ఆధార్ తరహాలో భూములపై సర్వేలు నిర్వహించి, ఖచ్చితమైన హద్దుల వివరాలను సమగ్రమైన రూపంలో భూధార్‌లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. రైతుల భూమి రికార్డుల్లో తప్పుల సవరణకు ఈ చట్టం మార్గాన్ని సుగమం చేస్తుందని, భూమి రిజిస్ట్రేషన్‌కు ముందు తప్పనిసరిగా సర్వేలు నిర్వహించడంతో పాటు మ్యుటేషన్ ప్రక్రియలో ఎకరాకు 2,500 రూపాయల ఫీజు ఉండేది పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా సాదా బైనామా సమస్యలు వేగంగా పరిష్కారం పొందడంతో పాటు, వారసత్వ హక్కుల సంక్రమణకు ప్రత్యేకమైన మార్గాలను అందించడం జరుగుతుందని చెప్పారు. మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూముల పట్టాలను రద్దు చేసే అధికారాన్ని ఈ చట్టం కల్పించిందని, రైతుల కోసం వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు. సమావేశంలో రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చిన కలెక్టర్, భూ భారతి చట్టం రైతులకు శాశ్వత భరోసాను అందించగలదని తెలిపారు. ఈ చట్టంపై గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడంతో పాటు, రైతులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సదస్సులో చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య రైతుల ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రుణమాఫీ వంటి సంక్షేమ చర్యలతో పాటు భూ భారతి చట్టం రైతులకు మరింత బలాన్ని, హక్కులను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి కొత్త చట్టానికి సంబంధించిన కీలక అంశాలను వివరించారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రైతు సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఈ చట్టానికి సంబంధించి సమగ్రమైన అవగాహన ఏర్పడింది.

# నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

**-అహ్లాదకరంగా తీర్చిదిద్దాలి**
**-వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘా రెడ్డి**





**వనపర్తి,ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు.కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారు.కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు.అనంతరం కిరణం దుకాణదారులతో ముచటించారు. అలాగే చిరువ్యాపారులతో మాట్లాడారు.నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే. మేఘా రెడ్డి చెప్పారు.కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు. లక్కాకుల సతీష్, పాకనాటి కృష్ణ, చిన్ని కృష్ణయ్య, చుక్క రాజు, ఆదిత్య, కొండన్న, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిలో మరణించిన భారతీయులకు నివాళులు




**కల్వకుర్తి, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో చనిపోయిన భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ భారతీయుల పైన ఉగ్రదాడి పిరికిపంద చర్యగా, ఉగ్రవాదులను హతమార్చడం కోసం భారతీయులమంతా ఏకం అవ్వాలని,ఉగ్ర దాడులతో భారత దేశ పర్యాటక అభివృద్ధిని నిలువరించలేరని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ, గ్రామ ప్రజలు దారమోనీ గణేష్,కొమ్ము లక్ష్మయ్య,రోడ్డ ప్రభాకర్,అంగన్వాడి టీచర్లు అలివేల,వైద్య సిబ్బంది ఫరీదా, అరుణ, భోగపతి పెంటయ్య, ఆంధ్రయ్యా,వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి

**ఎమ్మెల్యే వివేకానంద్**



**జీడిమెట్ల, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, సంక్షేమ సంఘాల సమిష్టి కృషి వల్లనే కాలనీ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఐకమత్యంతో పని చేయడం ద్వారా కాలనీల ప్రగతి వేగవంతమవుతుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సంక్షేమ సంఘ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్ సహా శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు పి.వి.వి. శ్రీనివాస్ రావు, కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సతీష్, కోశాధికారి ఎం. శ్రీనివాస్, ఇతర సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర కాలనీ లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీ లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో నూతనంగా కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన బి.వి.నారాయణకి,ప్రధాన కార్యదర్శి ఎ.ఉమాపతి రావు,ఉపాధ్యక్షులు బి.సతీష్ మరియు ట్రెసరర్ ఎం.శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కాలనీ లో ఉన్న సమస్యలు 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి దృష్టికి తీసుకురావాలని కాలనీ సభ్యులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు,వి.శ్రీకాంత్,పీవీ శ్రీనివాస్,ఎం.కొటేశ్వర్ రావు,నాగేష్, గణేష్,బి.మల్లేష్, కృష్ణమూర్తి,మల్లేష్ గౌడ్,జ్ఞానేశ్వర్ గౌడ్, కుమార్,ఎం.రాజు,యు.కుమార్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జిగా స్వాతి రెడ్డి బాధ్యతల స్వీకరణ

**సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు మరియు నూతన కమిటీ మెంబర్లు**



**షాద్ నగర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సిద్దిపేట నుండి షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీపై వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి అంతారం నరసింహ, కోశాధికారి లింగం గౌడ్, లైబ్రరీ సెక్రెటరీ బొమ్మ గళ్ళ రమేష్, స్పోర్ట్స్ సెక్రటరీ రహమత్, లేడీ సెక్రటరీ జయమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లైన పబ్బే శ్రీశైలం, రెవెల్లి విజయ్ కుమార్ గౌడ్, ఎం.విజయ్ భాస్కర్, బేరీ శ్రీనివాస్, పత్లవత్ రూప సింగ్ లు ఆమెకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరేంద్రనాథ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి

**- షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్**
**-పట్టణ చౌరస్తాలో కొవ్వొత్తి ర్యాలీ**



**షాద్ నగర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేదానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ గురువారం షాద్ నగర్ పట్టణంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. రాజు గౌడ్, ఉపాధ్యక్షులు కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. షాద్ నగర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజు గౌడ్ ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, సభ్యులు ప్రభాకర్ చారి దయానంద్ గౌడ్ షాన్వాస్ బౌరయ్య శివాజీ సందీప్ జాదవ్ పవన్ జగన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ గిరిబాబు శంకర్ గౌడ్ శ్రీనివాసచారి రోమియో రమేష్ నరేందర్ శ్రీశైలం మాధవరావు రమేష్ కాలేజ్ ఖాన్ ఆంజనేయులు గౌడ్ దాస రమేష్ నవీన్ గౌడ్ దండు రాము సభ్యుల రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని
## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**-మనిషి కనబడుటలేదు అనే కేసుగా నమోదయ్యి హత్య కేసుగా మారిన వైనం**
**-హత్య కేసును ఛేదించిన షాద్నగర్ పోలీసులు**
**-హత్య చేసిన ఇద్దరు అరెస్ట్... రిమాండ్ కు తరలింపు**
**-ఒక బజాజ్ ఆటో, ఒక షికారు కత్తి, రెండు సెల్ ఫోన్ స్వాధీనం**

**షాద్ నగర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తన అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్నాడని ప్రియునితో కలిసి భర్తను హత్య చేసిన భార్య కేసును పోలీసులు చేదించి నిందితులైన చిన్న చిలకమ్రి గ్రామానికి చెందిన మృతుడి భార్య ముద్దనోల్ల ఏ ఎరుకలి మౌనిక, ఆమె ప్రియుడు కందివనం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అశోక్ లను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరూక్ నగర్ మండలం చిన్నచిలకమ్రి గ్రామానికి చెందిన ముద్దునోల్ల ఏ ఎరుకలి మౌనిక w/o యాదయ్య ఫిబ్రవరి 24వ తేదీ 2025 సంవత్సరం రోజున పోలీస్ స్టేషన్ కు రాత్రి 8 గంటల సమయంలో వచ్చి ఫిబ్రవరి 19వ తేదీ 2025 రోజున తన భర్త ముద్దనోల్ల యాదయ్య ఉదయం ఆరు గంటలకు నిద్ర లేచి రోజు లాగానే తను పనిచేసే సురేందర్ వద్దకు పాలు పితకడానికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని, ఫోన్ కూడా ఇంటి దగ్గరే పెట్టి వెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసుగా నెం.205/2025 U/h కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ ప్రారంభించిన పోలీసులు గత వారం రోజుల క్రితం మౌనిక మరియు అశోక్ షాద్ నగర్ లోని అయ్యప్ప కాలనీలో కిరాయికి ఒక రూమ్ తీసుకొని ఉండగా వారి ఇరువురి పై అనుమానం వచ్చి ఇదే నెల 23వ తేదీ నాడు ఇద్దరినీ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి తమదైన శైలిలో విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇక కేసు జరిగిన విషయాన్ని పరిశీలిస్తే మృతుడు ముద్దనోళ్లఏ ఎరుకలి



యాదయ్య కు గత 08 సం.ల క్రితం మహదేవ్ గ్రామము, కొందుర్గ్ మండలం, రంగా రెడ్డి జిల్లా కు చెందిన ఎరుకలి మౌనిక అనే ఆమెతో పెళ్లి అయ్యిందని మృతుడికి ఇద్దరు పిల్లలు కాగా, మృతుడు కూలిపని చేసుకుంటూ, అలా వచ్చిన డబ్బులతో మందు తాగుతూ ఇంటి అవసరాలకు డబ్బులు ఇచ్చేవాడు కాదని, సంసారం విషయం లో మృతుడికి అతని భార్య ఎరుకలి మౌనికతో తరుచూ గొడవ జరుగుతుండేదని, అయితే గత 03 సం. ల నుండి ఎరుకలి మౌనిక చిన్న చిల్కమ్రి గ్రామము పక్కన గల రాఘవేంద్ర పత్తి కంపనీ లో పనికి వెళ్తున్నప్పుడు అదే కంపనిలోకి ఆటోలో కూరగాయలు, వంట సామాను తీసుకుని వచ్చే కందివనం గ్రామానికి చెందిన ఎరుకలి అశోక్ పరిచయం ఏర్పడి ఒకరికొకరు ఫోన్ నెంబర్లు ఇచ్చుకొని మాట్లాడుకునేవారని, అట్టి పరిచయం కాస్త వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడిందని, దీనితో మౌనిక తన భర్త పెట్టె బాదలు అశోక్ తో చెప్పుకొని బాదపడేదని, దానితో విసిగిపోయిన మౌనిక మరియు అశోక్ లు కలిసి వారి అక్రమ సంబందానికి అడ్డుపడుతున్నాడని మౌనిక తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగిస్తే తాము సుఖ పడవచ్చని అతన్ని చంపాలని ప్లాన్ వేసుకొని ఒక షికారి కత్తి మరియు పెట్రోల్ ను తనతో పాటు తీసుకొచ్చి తేదీ ఫిబ్రవరి 18వ తేదీ 2025 నాడు సాయంత్రము అందజా 7:00 గంటల సమయములో అశోక్ మృతుడు యాదయ్యని తన బాబాయి యొక్క ఊరు రామాంజపూర్ గ్రామములో దావత్ ఉందని, యాదయ్య మరియు మౌనికలను తన ఆటో లో ఎక్కించుకొని రాత్రి 11:00 సమయంలో గూడూర్ గ్రామం, పెద్దగట్టు తండా దాటిన తర్వాత రోడ్డు ప్రక్కన ఆటో ను అపి 300 గజాల దూరంలో, ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి మద్యం తాగించి అతడు మద్యం మత్తులో జారుకోగానే కత్తి తో మృతుడి గొంతు కోసి హత్య చేసి అక్కడే ఒక గుంతలో శవాన్ని పడేసి పెట్రోల్ పోసి కాల్చి వేసి అక్కడి నుండి ఇద్దరు తిరిగి అశోక్ యొక్క ఆటో లో మౌనికను చిన్న చిల్కమ్రి గ్రామ సమీపంలో వదిలేసి, అక్కడి నుండి అశోక్ తన ఆటో తీసుకొని వెళ్ళిపోయాడని విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్ నెంబర్. 205/2025, %ఖ/ం 103,238 తీ/ష 3(5) దీమీ% సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు చేదనలో శంషాబాద్ అడిషనల్ డీసీపీ కే. రామ్ కుమార్, షాద్నగర్ ఏసిపి శ్రీ. సిహెచ్. రంగ స్వామి ల ఆధ్వర్యంలో ఇట్టి కేసు ను తేదీ 23.04.2025 రోజు కేసు విచారణాదికారి షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జే. సుశీల మరియు హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్, సిబ్బంది నరేందర్, రాజేశ్, కరుణాకర్ ల సహకారంతో పై నేరస్తులని చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని, ఇట్టి కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారులను అభినందించి వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలియజేశారు.

# నాలాల పూడిక తీసే పనులు త్వరగా పూర్తి చేయాలి

**- కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ**



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 24( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం128 చింతల్ డివిజన్ లో గల రంగా నగర్ లో నాలా ను ఏఈ అశోక్ ఎన్ఎసి ఏఈ నాగరాజు స్థానిక నాయకులతో కలిసి నాలా డీ– సిల్టింగ్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలా చెత్త మట్టి పేరుకోపోవడంతో డ్రైనేజి లైన్ అన్ని జామ్ అవుతున్నాయి కాబట్టి నాలా పూర్తిగా క్లీన్ చేయాలనీ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమం లో రంగా నగర్ సంక్షేమ సంఘము అధ్యక్షులు వరప్రసాద్,రాఘవులు ,రాంప్రసాద్,నర్సయ్య,రెడ్డి పద్మ,లక్ష్మి నర్సయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల వరుస దొంగతనాలకు నిందితుడి అరెస్ట్







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వేణు వేణు కుమార్ 26న జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు.ఈనెల 6న కాలనీలో చివర బడి రూపాయల 10 లక్షల విలువ చేసే బంగారు వెండి ఆభరణాలను ఆవరించారు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాలు ఆధారంగా అరెస్టు చేసినట్లు సిఐ మల్లేష్ తెలిపారు డి ఐ కనకయ్య సిఐ సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజు శైలను ఉన్నతాధికారులు అభినందించారు.

# నేడు కాశ్మీర్‌కు ఆర్మీ చీఫ్



**శ్రీనగర్ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం జమ్ము కశ్మీర్‌కు వెళుతున్నారు. పహల్గాంలో ఉగ్రమూకల దాడి తర్వాత శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. భారత్ కౌంటర్ ఆపరేషన్స్‌పై సీనియర్ మిలటరీ కమాండర్లతో ఆయన చర్చించనున్నారు. ఎల్ఓసీ దగ్గర తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా ఆయన చర్చిస్తారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధం ఘటన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పర్యాటకులే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్‌లో టెర్రరిస్టులు తెగబడ్డారు. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికిన వాళ్లను దొరికినట్లు– పిట్టలను కాల్చినట్లు– కాల్చి చంపేశారు.

# మేడే వాల్ పోస్టర్ విడుదల




**కల్వకుర్తి, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మేడే వాల్ పోస్టర్‌ను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన 1886 మే 1న అమెరికాలో జరిగిన కార్మికుల పోరాటాలను గుర్తుచేశారు. కార్మికుల హక్కుల కోసం ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలను ఆయన ప్రస్తావించారు. శివశంకర్ మాట్లాడుతూ, దేశంలో కార్మిక వర్గం శ్రామిక హక్కుల రక్షణ కోసం ఎర్రజెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మిక చట్టాలను సవరణలు చేసి, పని గంటలను 12 గంటలకు పెంచడం కార్మిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు, జిల్లా కార్యదర్శులు, మరియు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధిత అంశాలపై చర్చలు జరిపారు.

## నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా సబ్ సెంటర్ ప్రారంభం.

**పర్వతగిరి.ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పర్వతగిరి మండలంలోని పోలకల్ గ్రామం నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా చెరువు ముందు తండాకు సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభించబడును కావున రోలకల్ మరియు చెరువు ముందు తండా రైతులందరూ పాల్గొనాలని రోల్లకల్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ మంగ్య నాయక్ పేర్కొన్నారు. ఈ సబ్ సెంటర్ ఏర్పడడానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు గ్రామ ప్రజలందరికీ తరపున ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయవలసిందిగా మంగ్య నాయక్ పేర్కొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. రాయితీకి చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రవేశపెట్టిన లే ఔట్ల రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్.) ద్వారా భూ యజమానులకు 25 శాతం రాయితీతో మరోమారు ప్రత్యేక అవకాశం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఆయన ఎల్.ఆర్.ఎస్.కి సంబంధించిన దరఖాస్తుల ప్రగతిపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. ద్వారా భూములు రెగ్యులరైజ్ చేసుకోవడానికి అర్హులైన భూ యజమానులు ఏప్రిల్ 30లోపు దరఖాస్తు చేసుకొని, ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్చి 31తో ముగియాల్సిన గడువును ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించినప్పటికీ, ఇది రాయితీ కోసం చివరి అవకాశం అని స్పష్టం చేశారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను సులభతరం చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ఇప్పటికే అనేక మంది దరఖాస్తుదారులు తమ భూములను రెగ్యులరైజ్ చేసుకున్నారని గుర్తు చేశారు. భూములు రెగ్యులరైజ్ చేసుకోవాలనుకునే భూ యజమానులు నిర్ణీత రెగ్యులరైజేషన్ రుసుమును చెల్లించి, 25 శాతం రాయితీ పొందవచ్చని, రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించి వెంటనే అనుమతులు మంజూరు చేస్తారని కలెక్టర్ వివరించారు. అనధికార లే ఔట్లలో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే, ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్. రుసుము చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. క్రమబద్ధీకరించని భూములపై ఎటువంటి రిజిస్ట్రేషన్లకు లేదా నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయబడదని హెచ్చరించిన కలెక్టర్, అర్హులైన భూముల యజమానులు ఏప్రిల్ 30 లోపు ఈ పథకానికి దరఖాస్తు చేసి పథకం ప్రయోజనాలను పొందాలని కోరారు. ప్రభుత్వ రాయితీతో కూడిన ఈ అవకాశాన్ని తక్షణమే వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా ఉంటా

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి....**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని " రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేత్తనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# పహల్గామ్ ఉగ్రదాడి వ్యతిరేకంగా ఆర్య వైశ్యుల కొవ్వొత్తుల ర్యాలీ





**షాద్ నగర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ చౌరస్తాలో పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, మరియు అవోపా యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని ప్రదర్శిస్తూ, ఈ సంఘాలు ప్రజలను ఐకమత్యంతో కూడిన సందేశం పంపేందుకు ముందడుగులు వేసాయి. ఉగ్రదాడి ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. కొవ్వొత్తుల వెలుగులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు నివాళి అర్పిస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమిష్టి కృషి అవసరమని ర్యాలీలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీతో పాటు సంఘీభావం వ్యక్తం చేసిన వాసవి క్లబ్, యువజన సంఘం సభ్యులు ఉగ్రవాదం వల్ల ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడంతో పాటు శాంతి, భద్రత, మరియు జాతీయ ఐకమత్యానికి మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో ఆనంద్

**చిలిపిచేడ్ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని చండూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని చిలిపిచేడ్ మండల ఎంపిడీఓ ఆనంద్ పర్యవేక్షించారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. తదనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరు ఉదయం 7.00గం.కు పనికి వచ్చి 11.00వరకు పని చేయాలి కొలతలు ప్రకారం పనిచేయాలని తెలిపారు. ప్రతీ కూలీ 300/- రూపాయల కూలి వచ్చేటట్లు పని చేయాలని ఎంపిడిఓ కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వెల్దండలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**వెల్దండ, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో ఏప్రిల్ 24న, తుప్పు పట్టి శిథిలమైన విద్యుత్ స్తంభాల స్థానంలో 40 కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ విజ్ఞప్తి మేరకు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ మార్పిడికి అనుమతి ఇవ్వడం జరిగింది. విద్యుత్ సిబ్బంది పురాతన స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. మట్ట వెంకటయ్య గౌడ్ ఎమ్మెల్యేకి ఈ చర్యకు కృతజ్ఞతలు తెలిపారు, మండల ప్రజలు ఈ మార్పిడిని హర్షించారు.

# పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

# ఉగ్రదాడికి సిపిఐ నిరసన

**-ఉగ్రవాదదిష్టిబొమ్మ దహనం**
**-ఉక్కు పాదం మోపాలి-సిపిఐ**



**వనపర్తి,ఏప్రిల్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశంలోఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ నేత గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గామ్ వద్ద భారతీయులు పర్యాటకులు 27 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్ లో ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలని,మతసామరస్యం విలసిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశంలో నక్సలైట్ల ను చంపించే పనిపై ఉన్న దృష్టి ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో లేదన్నారు. మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానీయబోమశన్నారు. పార్టీలు ఎన్ని ఉన్నా దేశం శాంతి సామరస్యం కాపాడడంలో ఏకమవుతామన్నారు. 27 మందిని బలిగొన్న ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పురావృతం కాకుండా చూడాలన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిపిఐ, ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎర్ర కుర్మయ్య, శిరీష, వెంకటమ్మ, జ్యోతి, చిన్న కుర్మయ్య, బాలరాజు రాముడు, నరేష్, వంశి, విజయ్, ప్రకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం విజయవంతం చేయండి

**మాడుగుల, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేడు ఉదయం 9 గంటలకు మాడ్గుల మండల కేంద్రంలో నిర్వహించబడనున్న ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు, ర్యాలీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఉంటాయి. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా పాల్గొనాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు కిషన్ పిలుపునిచ్చారు.

# ఉగ్రదాడులకు వ్యతిరేకంగా న్యాయవాదుల నిరసన



**కల్వకుర్తి, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో కల్వకుర్తి మున్సిపల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాశ్మీర్‌లోని పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవాదులు రోడ్డుపై నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది అమరేందర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పహాల్గామ్‌లో అమాయకులైన 40 మంది టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు మత ప్రాతిపదికన దాడి చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటన భారతదేశాన్ని తీవ్రంగా కలచివేసిందని, మత విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించరాదని, మతాలను కించపరిచే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు జయంత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు అమరేందర్ లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మార్చాల ధాన్యం కనుగోలు కేంద్రం



పంజుగులలో ధాన్యం కొనుగోలు కేంద్రం


**కల్వకుర్తి, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో మార్చాల గ్రామంలో రైతుల సంక్షేమానికి దోహదపడే కీలక కార్యక్రమం జరిగింది. రైతు వేదిక ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల ఆర్థిక భద్రతను పెంచేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వడ్లకు ?500 బోనస్, గిట్టుబాటు ధర కల్పించడం



ముకురాలలో ధాన్యం కనుగోలు కేంద్రం

వంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది. పంజగుల గ్రామంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు ధర చెల్లించడం ద్వారా ఆర్థిక భద్రత కల్పించారు. ముకురాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, గ్రామంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి హామీ ఇచ్చారు. మహిళల కోసం బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలలో మంచి స్పందనను పొందాయి.

# వెల్దండ మండలంలో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు




**వెల్దండ, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రైతుల సంక్షేమం కోసం చొరవ తీసుకున్న ముఖ్యమైన కార్యక్రమం ఈ శనివారం, ఏప్రిల్ 26న, ఉదయం 11 గంటలకు వెల్దండ మండల రైతు వేదికలో జరగనుంది. ఈ కార్యక్రమంలో భూభారతి కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) చట్టంపై అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా, కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద అర్హులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రైతులు, అధిక సంఖ్యలో ప్రయోజనం పొందే అవకాశముంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్, కల్వకుర్తి ఆర్డీవో హాజరవుతారు. ఈ ముగ్గురు నేతల సలహాలు, సూచనలు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, పత్రిక విలేకరులు తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం సంక్షేమ పథకాల అమలు మరియు రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంటుందని అన్నారు.

# వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు...

-ఆర్టీసీ కాలనీల్లో వీధి కుక్కల సమస్య రోజురోజుకీ పెరిగిపోతుంది.
-చిన్నారులు బయట ఆడుకునే సమయాల్లో వీధి కుక్కలు విరుచుకుపడుతున్నాయి.





**షాద్ నగర్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులోని ఆర్టీసీ కాలనీలోని మసీదు సమీపంలో వీధి కుక్కల బారినపడి చిన్నారికి గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... అదే కాలనీలో ఉండే ప్రభుత్వ ఉద్యోగి అయిన నాగరాజ్ కుమార్తె అయిన అవని(8) ఆరు బయట ఆడుకుంటున్న సమయంలో గుంపుగా వచ్చిన విధి కుక్కలు చిన్నారి పై దాడి చేశాయి. ఈ దాడిలో స్వల్ప గాయాలతో చిన్నారి బయటపడ్డది. ఇది చూసిన చుట్టుపక్కల వారు వెంటనే వీధి కుక్కలను తరిమికొట్టారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా..? అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. షాద్ నగర్ మున్సిపల్ అంతంత మాత్రమే చర్యలు చేపట్టడంతో వీధి కుక్కల స్వైర విహారం రోజురోజుకీ పెరిగిపోతుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వేసవి సెలవులు కావడంతో చిన్నారులు ఆరు బయట ఆడుకోవడం జరుగుతుందని ఇలాంటి సమయాల్లో వీధి కుక్కల దాడులు తీవ్రతరం అయ్యే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# సరిహద్దుల్లో భారత జవాన్‌ను బంధించిన పాక్

## తక్షణమే విడుదల చేయాలని భారత్ డిమాండ్



**న్యూఢిల్లీ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్-పాక్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. భారత జవానును పాకిస్తాన్ బందీగా చేసుకుంది. భారత్, పాక్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ బంధించింది. తమ భూభాగంలోకి ప్రవేశించాడని పాక్ ఆరోపించింది. బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను అక్రమంగా బంధించడంపై భారత్ మండిపడింది. బుధవారం ఫిరోజ్‌పూర్ బోర్డర్ దగ్గర 182వ బెటాలియన్‌కు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ పీకే సింగ్ ప్రమాదవశాత్తూ బోర్డర్ దాటాడు. పాకిస్తాన్ రేంజర్లు బీఎస్ఎఫ్ జవాన్ పీకే సింగ్ ను బంధించారు. ఆ సమయంలో పీకే సింగ్ బీఎస్ఎఫ్ యూనిఫాం ధరించి సర్వీస్ రైఫిల్‌తో ఉన్నారు. సరిహద్దు అవతల పొలం పనులు చేసుకుంటు-న్న రైతులకు తోడుగా ఉన్న పీకే సింగ్ ఒక చెట్టు కింద నీడలో కూర్చుని ఉండగా పాక్ రేంజర్లు ఆయనను బంధించారు. పీకే సింగ్ నిర్బంధంపై సరిహద్దులోని భద్రతా దళాల మధ్య సమావేశం కొనసాగుతోంది. బీఎస్ఎఫ్ జవానును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భారత్ స్పష్టం చేసింది. పహల్గాం ఘటన తర్వాత జరిగిన పరిణామాలతో భారత జవాను నిర్బంధం చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 23న సాయంత్రం జవానును పాక్ నిర్బంధించింది.

# రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం
## మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**సిద్దిపేట, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ గోడ పత్రిక విడుదల



**వెల్దండ, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్**
వెల్దండ మండల కేంద్రంలో ఏప్రిల్ 24న బిఆర్ఎస్ నేతలు రజతోత్సవ సభ గోడ పత్రికను విడుదల చేశారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సూచన మేరకు ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరగబోయే రజతోత్సవ సభ విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమాయత్తమవుతున్నారు. బిఆర్ఎస్ మండల యువ నాయకుడు జంగిలి ఆనంద్ మాట్లాడుతూ, కేటీఆర్ పిలుపు మేరకు గ్రామ గ్రామాన పార్టీ దిమ్మెలు ఏర్పాటు చేసి, బిఆర్ఎస్ జండాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను పంపిణీ చేసి, గోడలకు అతికించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు జంగిలి ఆనంద్, వెంకటయ్య, జంగిలి రవికుమార్, ఏకుల అంజయ్య, గోరేటి సంజీవ్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు. రజతోత్సవ సభ విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారు.

# తెలంగాణలో ముదురుతున్న ఎండలు

## సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్, ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తన వంతు సాయం..

**వికారాబాద్ ఏప్రిల్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయటానికి ఉపాధ్యాయుడు.గుమ్మడి జగన్ ( మద్గుల్ చిట్టం పల్లి )తన వంతుగా ఆర్థిక సహాయం 50,100/- రూపాయల చెక్కును ( డిస్టిక్ ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ) మల్లేశం సార్ కీ విగ్రహ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అందచేయటం జరిగింది.